సాక్షి
తూర్పుగోదావరి
ఆదివారం । 3 । ఆగస్టు । 2025



రూ.50,116 విరాళం

ఆలమూరు: చింతలూరు నూకాంబిక ఆలయ గోపురాల అభివృద్ధికి గ్రామస్తులు ఈదర వెంకట్రావు, అనంతలక్ష్మి దంపతులు రూ.50,116 విరాళం సమర్పించారు.



లిక్కర్ వ్యాపారం చేయడం లేదని ప్రమాణం చేస్తావా బాబూ!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లిక్కర్ వ్యాపారాన్ని ప్రైవేటు పరం చేశారు.. ఆ పార్టీల ఎమ్మెల్యేలే లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు.

8లో

సముద్రంలోకి 3.28 లక్షల క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి శనివారం 3,28,230 క్యూసెక్కుల గోదావరి మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. గోదావరి డెల్టాలకు 14,300 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాటన్ బ్యారేజీ వద్ద 10 అడుగుల నీటిమట్టం ఉంది.

న్యూస్‌రీల్

ప్రభుత్వ విధానాలతో బడులకు నష్టం

ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన



కలెక్టరేట్ వద్ద నిరసన తెలియచేస్తున్న ఫ్యాప్టో సభ్యులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలతో బడుల్లో విద్యార్థులు తగ్గిపోయి విద్యా వ్యవస్థ చతికిలబడుతోందని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) అధ్యక్షుడు డేనియల్ బాబు ధ్వజమెత్తారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ వింత పోకడలపై శనివారం కలెక్టర్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన, ఆందోళన చేపట్టారు. నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలను భర్తీ చేసి, ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. ప్రభుత్వం పి4 నుంచి ఉపాధ్యాయులను తప్పించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాలు అప్పగించి బోధనా సమయాన్ని హరించవద్దని, యాప్‌ల భారం తక్షణమే తగ్గించాలని తదితర డిమాండ్లు చేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో కార్యదర్శి జయకర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు.

సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు

- డీఆర్ఎం మోహిత్ సోనాకియా
- రాజమండ్రి, గోదావరి, కొవ్వూరు సెక్షన్ల తనిఖీ



పుష్కరాల ఏర్పాట్లపై రైల్వే అధికారులకు సూచనలిస్తున్న డీఆర్ఎం మోహిత్ సోనాకియా

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ): గోదావరి నదికి 2027వ సంవత్సరంలో జరగనున్న పుష్కరాల నేపథ్యంలో విజయవాడ డీఆర్ఎం మోహిత్ సోనాకియా శనివారం రాజమండ్రి–గోదావరి–కొవ్వూరు సెక్షన్‌లను సంబంధిత అధికారులతో కలసి తనిఖీలు చేశారు. పుష్కరాలకు సుమారు 40 లక్షలకు పైగా ప్రయాణికులు వస్తారనే అంచనాతో రాజమండ్రి స్టేషన్‌లోని తూర్పు, పశ్చిమ ప్రవేశ ద్వారాలు, స్టేషన్ యార్డులు, ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను పరిశీలించారు. జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించి యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రవేశ ద్వారాలు, సర్క్యులేటింగ్ ప్రాంతాలు, ప్రజలకు అందించే సౌకర్యాలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం డీఆర్ఎం మాట్లాడుతూ పుష్కర యాత్రికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, రద్దీని నియంత్రించేందుకు ఆయా స్టేషన్‌లలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

1.14 లక్షల మందికి 'సుఖీభవ'



కొవ్వూరులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి రామానాయుడు, కలెక్టర్

తాళ్లపూడి (కొవ్వూరు): రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ అందజేసినట్టు జిల్లా ఇన్‌చార్జి, జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కొవ్వూరులో లిటరరీ క్లబ్ వద్ద జరిగిన 'అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ 2025–26 మొదటి విడత నిధుల జమ కార్యక్రమంలో రామానాయుడు, కలెక్టర్ పి. ప్రశాంతి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొదటి విడతలో రూ.7 వేల చొప్పున జిల్లా వ్యాప్తంగా 1.14 లక్షల మంది రైతు ఖాతాల్లో రూ.79 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. కౌలు రైతులకు అక్టోబర్, జనవరిలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధవళేశ్వరం గేట్ల సమస్య పరిష్కారానికి, దారవరం ముంపు సమస్యకు లిఫ్ట్ స్కీమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్పీ సుబ్బరాజు, ఆర్డీవో రాణి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

పోలవరం గట్టుపై కాసుల వేట



కలవచర్లలో తవ్వకాలతో తరిగిపోతున్న పోలవరం కాలువగట్టు

- యథేచ్ఛగా చెలరేగిపోతున్న మట్టి మాఫియా
- కలవచర్లలో కాసులు కొట్టేస్తున్న కూటమి నేతలు
- రోజువారీ దందా రూ.25 లక్షల పైమాటే
- పేదల లే అవుట్ పేరుతో ముఖ్య నేత మేత!

సాక్షి ప్రతినిధి, కాకినాడ: గ్రావెల్ మాఫియా పేట్రేగిపోతోంది. అడ్డూ అదుపూ లేకుండా గ్రావెల్ అక్రమంగా తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. కూటమి ప్రజాప్రతినిధుల కనుసన్నల్లో టీడీపీ, జనసేన నేతలు మూడు టిప్పర్లు.. ఆరు లారీలు అంటూ అక్రమంగా రూ.లక్షలు మింగేస్తున్నారు. కొండలను పిండి చేస్తున్న కూటమి నేతలు చివరకు పోలవరం కాలువను కూడా విడిచిపెట్టడం లేదు. తూర్పు గోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం నుంచి కాకినాడ జిల్లా తుని మీదుగా విశాఖకు వెళ్తున్న పోలవరం ఎడమ కాలువ గట్టు కూటమి నేతలు కాసులు కురిపిస్తున్నాయి. ఇటు రాజానగరం, అటు జగ్గంపేట, తుని నియోజకవర్గాల పరిధిలో అధికార పార్టీ కీలక నేతలు తెర వెనుక ఉండి ద్వితీయ శ్రేణి నేతలతో ఆ కాలువ గట్టును గుల్ల చేస్తున్నారు. రాజానగరం నియోజకవర్గం కలవచర్ల, గాదరాడ తదితర ప్రాంతాల్లో పోలవరం కాలువ గట్టు స్థానిక జనసేన ముఖ్యనేతకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఆ ముఖ్య నేత అండదండలతో అనుచరగణం అడ్డూ అదుపూ లేకుండా గడచిన నాలుగైదు నెలలుగా ఎర్రమట్టి, సుద్దమట్టి దందా నడుపుతున్నారు. ఇప్పటికే ఆ పార్టీ నేతలు గోదావరిలో ఇసుకను తోడేళ్ల మాదిరిగా తోడేస్తున్నా వారి దాహం తీరడం లేదు.

కలవచర్లలో పోలవరం, పుష్కర కాలువ గట్లను రాత్రీ, పగలు తేడా లేకుండా తవ్వేసి లక్షలు మింగేస్తున్నారు. ఈ రెండు ప్రధాన కాలువలకు ఇరువైపులా 30, 40 అడుగుల ఎత్తున ఉన్న గట్లను ఇష్టారాజ్యంగా తవ్వి, తరలించేసి ఆనక వాటాలు పంచుకుంటున్నారు. భారీ యంత్రాలను వినియోగించి ఎర్ర మట్టి, సుద్దమట్టిని తవ్వి రియల్ ఎస్టేట్ వెంచర్లు, నర్సరీలకు విక్రయిస్తున్నారు. గ్రావెల్ రూపంలో ఉన్న ఎర్రమట్టిని నర్సరీలకు తరలిస్తున్నారు. వెలుగుబందలో పేదల కోసం సేకరించిన భూముల మెరక కోసమనే వంకతో పోలవరం కాలువ గట్టును తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు.



కూటమి నేతల గ్రావెల్ దందాతో కలవచర్లలో ఛిద్రమైన రహదారి

కలవచర్ల నుంచి నిత్యం రాత్రి, పగలు తేడా లేకుండా తవ్వకాలు జరుపుతూ వస్తున్నారు. ఎటువంటి అనుమతీ లేకుండా పోలవరం గట్టు పొడవునా ఏడెనిమిది పొక్లెయిన్లు ఉపయోగించి 50 నుంచి 60 టిప్పర్లతో ఎర్ర గ్రావెల్‌ను అమ్మేసుకుంటున్నారు. ఒక టిప్పర్ రోజుకు ఆరేడు ట్రిప్పులు వేస్తోంది. ఇలా నిత్యం సుమారు 300 ట్రిప్పులు గ్రావెల్‌ను తవ్వేస్తున్నారు. టిప్పర్ గ్రావెల్ దూరాన్ని బట్టి రూ.7 వేల నుంచి రూ.8 వేల వంతున విక్రయిస్తున్నారు. ఇలా రోజుకు సుమారు రూ.25 లక్షలు చేతులు మారుతున్నాయి. ఇలా వచ్చిన సొమ్ములో 40 శాతం నియోజకవర్గ జనసేన ముఖ్యనేతకు ముడుపుకట్టి ముట్టచెబుతున్నారని జిల్లా అంతటా కోడై కూస్తోంది. మిగిలిన 50 శాతంలో ఈ వ్యవహారాన్ని చక్కబెడుతున్న శ్రీరాంపురానికి చెందిన ముఖ్యనేత అనుచరుడు, స్థానిక అధికారులు సమానంగా వాటాలు వేసుకుంటున్నారని సమాచారం. ఇలా నాలుగైదు నెలలుగా సాగుతున్న దందా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దృష్టికి వెళ్లకుండా ఉంటుందా లేక, తెలిసినా పట్టించుకోలేదా అని స్థానికులు చర్చించుకుంటున్నారు.



కలవచర్లలో అర్ధరాత్రి టిప్పర్‌ను అడ్డుకుని ఆందోళనకు దిగిన స్థానికులు

కలవచర్ల నుంచి ఎర్రమట్టిని నర్సరీలకు ఎక్కువగా తరలిస్తున్నారు. వేమగిరి, కడియం, కడియపులంక, చొప్పెల్ల తదితర ప్రాంతాలలో నర్సరీలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. నర్సరీలతో పాటు రాజమహేంద్రవరం రూరల్ కాతేరు, జగ్గంపేట తదితర నియోజకవర్గాల్లోని లే అవుట్లకు ఇక్కడి నుంచి సుద్దమట్టిని తరలించి రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. ఇన్ని నెలలుగా అనుమతి లేకుండా అక్రమంగా తవ్వేస్తున్న విషయం స్థానిక అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పెడచెవిన పెడుతూ వచ్చారు. చివరకు శుక్రవారం రాత్రి కలవచర్ల గ్రామస్తులు ఎదురుతిరగడం, కలెక్టర్ ప్రశాంతి చొరవతో గ్రావెల్ తవ్వకాలు వద్ద టిప్పర్లను సీజ్ చేయడంతో ప్రస్తుతానికి బ్రేక్ పడింది. కానీ వెలుగుబందలో పేదల ఇళ్ల స్థలాలు మెరక చేసే పని ఆగిపోతుందనే సాకుతో తిరిగి తవ్వకాల కోసం ఉన్నత స్థాయి నుంచి నియోజకవర్గ ముఖ్యనేత ఒత్తిళ్లు తీసుకువచ్చే ప్రయత్నాల్లో ఉన్నారని విశ్వసనీయ సమాచారం.

ఇదిలా ఉండగా తామేమైనా తక్కువ తిన్నామా అంటూ జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో తమ్ముళ్లు కూడా ఇదే పోలవరం కాలువ గట్టును తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మురారిలో కూడా కలవచర్లలో మాదిరిగానే పోలవరం కాలువ గట్టును యథేచ్ఛగా తవ్వేసి సొమ్ము చేసుకుంటున్నారు. మురారికి చెందిన టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకుడు గట్టు తవ్వే బాగోతాన్ని చక్కబెడుతున్నారు. మురారిలో కూడా ఆ పార్టీ ముఖ్య నేతల కనుసన్నల్లోనే ఈ దందా జరుగుతోంది. తుని నియోజకవర్గం వెలమ కొత్తూరు, లోవకొత్తూరుల్లో సైతం పోలవరం ఎడమ కాలువ గట్టుపై ఇదే దందా చాలా కాలంగా గుట్టుచప్పుడు కాకుండా ఆ పచ్చనేతలు చక్కబెడుతున్నారు. ఆ పార్టీ ముఖ్యనేత కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోంది. తమ స్వార్థం కోసం పోలవరం ఎడమ కాలువ గట్లు బలహీన పరుస్తుండటాన్ని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇలాగే తవ్వకాలు జరుపుతూ పోతే భవిష్యత్తులో కాలువలకు గండ్లు పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

కూటమి అండతోనే దందా



రాజానగరం నియోజకవర్గంలో కూటమి నేతల అండదండలతోనే మట్టి మాఫియా చెలరేగిపోతోంది. ఇదివరకు కొండుగుంటూరు, జి.యర్రంపాలెంలో కొండలు తవ్వేసి సొమ్ము చేసుకున్నారు. ఇప్పుడు పోలవరం కాలువ గట్టును అడ్డంగా తవ్వేస్తున్నారు. ఈ అక్రమ తవ్వకాలతో గట్లు బలహీన పడి ప్రమాదాలు కొనితెచ్చుకోవడమే అవుతుంది. ఇంత కాలం స్థానికులు ఫిర్యాదుచేసినా ఉపేక్షించారు. పర్యావరణానికి కూడా ఇది ముప్పుగా మారుతోంది.

– అడబాల చినబాబు, సీతారామపురం

తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు

17 లారీలు, 4 పొక్లెయిన్ల స్వాధీనం



పోలవరం కాలువ వద్ద మట్టి తవ్వకాలపై తనిఖీలు చేసిన అధికారులు

రాజానగరం: మండలం కలవచర్ల సమీపంలోని పోలవరం ఎడమ కాలువకు ఇరువైపులా ఉన్న మట్టి గుట్టలను అక్రమంగా తవ్వి తరలించడాన్ని కలవచర్ల గ్రామస్తుల సహకారంతో స్థానిక వైఎస్సార్ సీపీ నేతలు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ విషయమై గ్రామస్తులు చేసిన ఫిర్యాదుపై స్పందించిన రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్ శాఖల అధికారులు శనివారం ఉదయం హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకుని తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న 17 లారీలను, అందుకు ఉపయోగించిన 4 పొక్లెయిన్లను స్వాధీనపర్చుకున్నామని జిల్లా గనుల శాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి తెలిపారు. స్వాధీనపరచుకున్న వాహనాలను రాజానగరం పోలీసు స్టేషనుకు తరలించామన్నారు. అలాగే మట్టి తవ్వకాలు జరుగుతున్న మరో మూడు ప్రదేశాలలోను తనిఖీలు చేశారు. జరిగిన మట్టి తవ్వకాలను కొలతలు తీసుకుని, చట్ట ప్రకారం తదుపరి చర్యల కోసం నివేదికలు తయారుచేస్తున్నారు. కార్యక్రమంలో తహసీల్దారు జీఏఎస్‌ఎల్ దేవి, ఆర్ఐ రంభ, ఇరిగేషన్ డీఈ డి.మోహన్‌రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్లు పాడవుతున్నాయి



రోజు రాత్రి, పగలు తేడా లేకుండా వందలాది లారీలలో మట్టి, గ్రావెల్‌ను అక్రమంగా తరలిస్తుండటంతో రోడ్లు పాడైపోతున్నాయి. ప్రజలు భయంతో ఆందోళన చెందుతున్నారు. కంకర రాళ్లు లేచిపోయి, దుమ్ము, ధూళి ఎగసిపడుతోంది. దీనివలన రోడ్లపై ప్రయాణం చేయలేకపోతున్నాం. గ్రామస్తులు ఊపిరితిత్తులు పాడై, అనారోగ్యాల పాలవుతున్నారు.

– దాట్ల రఘు, కలవచర్ల

చంద్రబాబు మోసాలను గ్రామస్థాయిలో వివరించాలి

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడు వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నియోజకవర్గ, మండల స్థాయిల్లో నిర్వహించామని, ఇప్పుడు గ్రామస్థాయికి వెళ్లి ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాసిచ్చిన బాండ్ల గురించి నిలదీయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. బొమ్మూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ నిధులను గత ఏడాది ఎగవేసిందని తెలిపారు. ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఉచిత బస్సు హామీలపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్లపైనా మాట్లాడడం లేదని వివరించారు. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో భర్త చనిపోయిన వెంటనే వితంతు పింఛన్ ఇచ్చారని, రైతు భరోసా ఐదేళ్లు, పంటకు గిట్టుబాటు ధర, నాణ్యమైన విత్తనాలు, అందుబాటులో ఎరువులు ఉంచారన్నారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలేక రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆ పార్టీల ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారన్నారు. టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమ, జనసేన నేత కరాటం రాంబాబు ఆడియోలీక్‌లో పోలవరం జనసేన ఎమ్మెల్యే రూ.100 కోట్లు ఎలా దోచుకున్నాడో తేలిందన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులంతా నిత్యం ప్రజల్లో ఉంటూ తమకు ఇచ్చిన పదవులకు న్యాయం చేసేలా సమష్టి కృషితో జగన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన అంశాలపై ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, కోశాధికారి, అధికార ప్రతినిధులు, జిల్లా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

'సుఖీభవ'లో ఎందుకీ కోత?

- రాష్ట్ర వ్యాప్తంగా 7 లక్షల రైతులకు మొండిచెయ్యి
- గత ఏడాది ఇవ్వాల్సిన రూ.10,716 కోట్ల ఎగవేత
- రూ.20 వేలు ఎందుకు ఇవ్వటం లేదు?

చాగల్లు: రాష్ట్రంలోని దాదాపు 7 లక్షల మంది రైతులకు అన్నదాత సుఖీభవ సాయాన్ని కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు మండిపడ్డారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కేవలం 46 లక్షల మంది రైతులకే ఈ పథకాన్ని ఇస్తోందన్నారు. గతంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయం అందించిందని గుర్తు చేశారు. రైతులకు తమ ప్రభుత్వం రూ.1,70,845 కోట్ల మేర లబ్ధి అందించిందన్నారు. తమ ప్రభుత్వంలో 53 లక్షల మంది అర్హులైన రైతులను గుర్తించి, ఏటా రూ.13,500 చొప్పున రైతు భరోసా నిధులు అందించామన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సరం రూ.10,716 కోట్లు ఎందుకు ఎగ్గొట్టిందో చెప్పాలని వెంకట్రావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం రెండేళ్లకు కలిపి రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.40 వేల చొప్పున చెల్లించాలని అన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రతి రైతుకూ వ్యవసాయ పెట్టుబడి సాయంగా కేంద్రం ఇచ్చే రూ.6 వేలు కాకుండా, రాష్ట్ర ఖజానా నుంచి రూ.20 వేలు ఇస్తామంటూ హామీ ఇచ్చారని చెప్పారు. నేడు దానిని రూ.14 వేలకు ఎందుకు తగ్గించారో, మిగిలిన రూ.6 వేలు ఎందుకు ఎగ్గొడుతున్నారో చంద్రబాబు చెప్పాలన్నారు.



మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

రైతులకు చేసిన మేలేమిటో చెప్పండి

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకూ రైతులకు చేసిన మేలేమిటో చెప్పాలని వెంకట్రావు డిమాండ్ చేశారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగిన ప్రతి సందర్భంలోనూ కేవలం 30 రోజుల్లోనే పరిహారం చెల్లించామని గుర్తు చేశారు. రైతుల పక్షాన ఉచిత పంటల బీమా ప్రీమియాన్ని భరించామన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తేసిందని విమర్శించారు. ప్రీమియం చెల్లించిన రైతులకు సైతం పంటల బీమా చెల్లించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 నుంచి ఖరీఫ్, రబీ సీజన్లలో జరిగిన పంట నష్టాలకు పరిహారం, బీమా చెల్లించారా అని ప్రశ్నించారు. 'విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించారా? వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించారా? వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సక్రమంగా నిర్వహిస్తున్నారా? రైతులు గిట్టుబాటు రేటు కోసం ఎందుకు రోడ్డెక్కుతున్నారు? ఎందుకు రాష్ట్రంలో మళ్లీ రైతు ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయో సీఎం సమాధానం చెప్పాలి' అని వెంకట్రావు డిమాండ్ చేశారు.

నీరు లేక నెర్రెలు..



దేవరపల్లి మండలం త్యాజంపూడిలోని ఆవ చెరువు

- ఆవ చెరువులో నిండుకున్న నీరు
- అడుగంటిన భూగర్భ జలాలు
- 1,800 ఎకరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి
- ఎండిపోతున్న వరి చేలు
- ఆందోళన చెందుతున్న రైతులు

దేవరపల్లి: తగినన్ని వానలు లేవు.. చెరువులకు కావాల్సినంత నీరు చేరడం లేదు.. ఆవ చెరువు ఆయకట్టులోని పొలాలు నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాయి. చెరువును నమ్ముకుని వేసిన వరి చేలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 500 ఎకరాల విస్తీర్ణం గల ఆవ చెరువు గ్రామానికి ఎగువన ఉంది. ఆవ నీటి ద్వారా త్యాజంపూడి, కురుకూరు, యర్నగూడెం గ్రామాలకు చెందిన రైతులు పంటలను సాగు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి వేసిన రైతులు మంచి దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా వర్షాకాలంలో జూలై, ఆగస్టు నెలల్లో కురిసే వర్షాలకు ఆవ చెరువు నిండి సరస్సులుగా ఉంటుంది. ఆవ చెరువు నిండితే భూమిలో నీటి మట్టం పెరుగుతుంది. దీంతో బోర్లు సమృద్ధిగా నీరు తోడతాయని రైతులు అంటున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు సరైన వర్షాలు కురవకపోవడంతో ఆయకట్టు సాగు ప్రశ్నార్థకమవుతోందని రైతులు వాపోతున్నారు. జూలై నెలలో కురిసిన అడపాదడపా వర్షాలకు కొద్దిపాటి నీరు చెరువులోకి చేరినప్పటికీ తూముల ద్వారా దిగువకు విడుదల కావడంలేదని రైతులు తెలిపారు. చెరువు గట్టుపై రైతులు ఆయిల్ ఇంజిన్లు ఏర్పాటు చేసి ఎండిపోతున్న వరి చేలను బతికించుకుంటున్నారు. రోజుకు రూ.వెయ్యి ఆయిల్ ఖర్చు అవుతోందని, అంత పెట్టుబడి ఎక్కడని నుంచి తెచ్చి పెట్టగలమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండిన పంట విక్రయించినా ఆయిల్ ఖర్చు వచ్చే పరిస్థితి లేదని వారు గగ్గోలు పెడుతున్నారు.

1,800 ఎకరాల ఆయట్టు పొలాలు

ఆవ చెరువు కింద సుమారు 1800 ఎకరాల ఆయకట్టు పొలాలు ఉన్నాయి. ఎక్కువ విస్తీర్ణం త్యాజంపూడి, కురుకూరు రెవెన్యూ భూములు ఉన్నాయి. చెరువులకు ఇరిగేషన్ అధికారులు తూములు ఏర్పాటు చేసి ఏటా ఖరీఫ్ సీజన్‌లో వరి చేలకు నీటిని విడుదల చేస్తారు. చెరువు నీటితో పాటు బోర్ల ద్వారా రైతులు పంటలు పండిస్తున్నారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు 10 ఏళ్లుగా ఎప్పుడూ లేదని రైతులు అంటున్నారు. మరో పది రోజులు వాతావరణం ఇలాగే ఉంటే వేసిన వరి చేలు పనిచేయవని రైతులు వాపోతున్నారు.

తాడిపూడి నీటితో చెరువు నింపాలి

తాడిపూడి కాలువ నీటిని యర్నగూడెం గండి చెరువు ద్వారా ఆవ చెరువును నింపి పంటలను కాపాడాలని ఆయకట్టు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. 2016–17 సంవత్సరంలో ఖరీఫ్ పంటలకు సాగునీటి ఎద్దడి ఏర్పడగా యర్నగూడెం వద్ద తాడిపూడి కాలువకు అధికారులు సిమెంట్ తూరలు ఏర్పాటు చేసి గండి చెరువు ద్వారా ఆవ చెరువుకు నీరు సరఫరా చేశారు. చెరువును నింపి తూముల ద్వారా ఆయకట్టు పంట పొలాలకు నీటిని సరఫరా చేసేవారు. దీనికి అవసరమైన తూరలను ఆయకట్టు రైతులు సమకూర్చుకున్నారు. కొంత కాలం తర్వాత తూరలు పెట్టిన ప్రదేశంలో కాలువకు గండి పడడంతో తూరలను తీసివేశారని రైతులు తెలిపారు. ఈ ఏడాది నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున కాలువకు తూరలు ఏర్పాటు చేసి ఆవ చెరువు నింపాలని రైతులు అధికారులను కోరుతున్నారు. అవసరమైన తూరలను ఏర్పాటు చేస్తామని ఆయకట్టు రైతులు చెపుతున్నారు.



చెరువుకు రైతులు ఏర్పాటు చేసిన ఆయిల్ ఇంజిన్



ఎండిపోతున్న వరి చేనులో రైతు ముసలయ్య

నది పక్కనే ఉన్నా నీటి కొరత

ఆవ చెరువు గట్టు పక్కనే చేలు ఉన్నా నీరు లేక ఎండిపోతున్నాయి. చెరువును నమ్ముకుని నాలుగు ఎకరాల్లో వరి పంట వేశాను. నీరు లేక మూనలు ఎండిపోతున్నాయి. వర్షాకాలంలో ఆవ చెరువు ఎండిపోవడం ఎప్పుడూ లేదు. నాట్లు వేసి వారం దాటింది. నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. ఇంజిన్ల ద్వారా చెరువులోని నీటిని తోడి చేలను బతికిస్తున్నాం. కూలి పనులకు వెళ్లి ఆయిల్ కొనుగోలు చేసి తెస్తున్నాం. ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదు.

– నబిగిరి ముసలయ్య, రైతు, త్యాజంపూడి, దేవరపల్లి మండలం


బోర్లు పని చేయడం లేదు



ఆవ చెరువులో నీరు లేక బోర్లు పనిచేయడంలేదు. భూమిలో నీటిమట్టం తగ్గడంతో బోర్లు తక్కువ నీరు తోడుతున్నాయి. బోరు నీరు చేలకు సరిపోవడంలేదు. ఆయకట్టు రైతుల బాధలు వర్ణనాతీతం. చెరువు నిండితే భూగర్భ జలాలు పెరిగి బోర్లు ఎక్కువ నీటిని తోడతాయి. నీరు లేక ఆవ చెరువు ఎండిపోయింది. వరి చేలకు తడి సరిపోవడంలేదు. చెరువు కింద 10 ఎకరాలలో వరి పంట వేశాను. నీరు లేక చేలు దెబ్బతింటున్నాయి. వాతావరణం ఇలాగే ఉంటే ఖరీఫ్ సాగు కష్టమే.

– గంటా ఏడుకొండలు, రైతు, త్యాజంపూడి, దేవరపల్లి మండలం

తాడిపూడి నీరు అవసరం



తాడిపూడి కాలువ నీటి అవసరం ఉంది. యర్నగూడెం వద్ద కాలువకు గతంలో ఏర్పాటు చేసిన ప్రదేశంలో సిమెంట్ తూరలు ఏర్పాటు చేసి ఆవ చెరువకు నీటి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలి. వాతావరణం ఇలానే ఉంటే వరి చేలు నెర్రెలు తీస్తాయి. మూనలు ఎండిపోతున్నాయి. త్యాజంపూడి, కురుకూరు గ్రామాలకు చెందిన భూములు సుమారు 1800 ఎకరాలు ఆయకట్టులో ఉన్నాయి. రైతుల ఇబ్బందులను అధికారులు గమనించి తక్షణం నీటి సరఫరాకు చర్యలు చేపట్టి పంటలను కాపాడాలి.

– పల్లి రత్నారెడ్డి, అధ్యక్షులు, వైఎస్సార్ సీపీ, మండల రైతు విభాగం

సరోగసీ పేరుతో మభ్యపెట్టి డబ్బు వసూలు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ దర్యాప్తు ప్రారంభం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): రాజమహేంద్రవరంలోని యూఎస్ ఉమెన్ కేర్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్‌పై శనివారం దర్యాప్తు ప్రారంభమైంది. ఈ సరోగసీ కేంద్రంపై ఫిర్యాదు రావడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య ఆరోగ్యశాఖాధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. ఈ మేరకు యూఎస్ ఉమెన్ కేర్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్‌కు నోటీసులు జారీ చేశారు. ఈ సెంటర్‌లో సరోగసీ పేరుతో అక్రమంగా డబ్బు వసూలు చేసి, రోగిని విశాఖపట్నంలోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ రీసెర్చ్ సెంటర్‌కు నిర్వాహకులు రిఫర్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై బాధితులు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ, ప్రకాశ్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ కమిటీలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పి.కోమల, గైనకాలజీ హెచ్‌ఓడీ అక్కమాంబ, చిన్నపిల్లల వైద్య విభాగం హెచ్‌ఓడీ మోహన్‌చంద్ర, హెచ్‌ఓడీ వెంకటలక్ష్మి, ఎల్.శ్రుతి, కె.రమేష్ బాబు, ఎం.లక్ష్మణాచార్యులు, నారీ సక్షం స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఉన్నారు. సరోగసీ ప్రక్రియలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘన జరిగిందో లేదో స్పష్టతకు కమిటీ విచారణ చేపడుతోందని డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. విచారణకు వెళ్లిన అధికారులకు ఆ సెంటర్ వద్ద తాళం వేసి ఉండడంతో, దీనిని కూడా విచారణలో పరిగణనలోకి తీసుకుంటామన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అవసరమైన ఆధారాలను వెలికితీయడం ఈ కమిటీ లక్ష్యమని తెలిపారు. సంతానోత్పత్తి సంబంధిత చికిత్సలకు ప్రభుత్వం గుర్తించిన, ధ్రువీకరణ పొందిన కేంద్రాలను మాత్రమే ఆశ్రయించాలన్నారు. అనధికార వైద్య సేవలు, కమర్షియల్ సరోగసీ ప్రక్రియలపై ఎవరికైనా సమాచారం తెలిస్తే జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు సమాచారం అందించాలన్నారు.

వ్యక్తి అరెస్ట్

జగ్గంపేట: కాట్రావులపల్లిలో పోలీసుల తనిఖీల్లో గంజాయితో ఓ వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునాథరావు తన సిబ్బందితో శనివారం కాట్రావులపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కాట్రావులపల్లికి చెందిన కె.లోవరాజు అనే రాజేష్ ఎలియాస్ పటేల్ (37)ను అనుమానంతో అరెస్టు చేశారు. అతని వద్ద 4.38 కిలోల గంజాయి లభ్యమైంది.

లిక్కర్ వ్యాపారం చేయడం లేదని ప్రమాణం చేస్తావా బాబూ!

- పెద్దిరెడ్డి కుటుంబంపై కక్షపూరిత చర్యలు
- దావోస్, సింగపూర్‌కు వెళ్లి బాబు ఏం తెచ్చారు?
- డైవర్షన్ పాలిటిక్స్ కోసమే అక్రమ కేసులు
- విలేకర్ల సమావేశంలో వైఎస్సార్ సీపీ నేతలు
- ఎంపీ మిథున్‌రెడ్డితో మాజీ మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ తోట, వైఎస్సార్ సీపీ నేత చిర్ల జగ్గిరెడ్డి ములాఖత్

సాక్షి, రాజమహేంద్రవరం: 'కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి లిక్కర్ వ్యాపారాన్ని ప్రైవేటుపరం చేశారు.. ఆ పార్టీల ఎమ్మెల్యేలే లిక్కర్ వ్యాపారం చేస్తున్నారు. అలా చేయడం లేదని తిరుపతి కొండపై ప్రమాణం చేసే దమ్ము సీఎం చంద్రబాబుకు ఉందా?' అని వైఎస్సార్ సీపీ నేతలు ప్రశ్నించారు. మద్యం అక్రమ కేసులో అరెస్టయి, రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న రాజంపేట ఎంపీ పి.మిథున్‌రెడ్డితో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వైఎస్సార్ సీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి శనివారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కారుమూరి మీడియాతో మాట్లాడుతూ, ప్రజలకు మంచి చేయాల్సిన కూటమి సర్కారు వారిని హింసిస్తోందన్నారు. ఎవరిని జైల్లో పెడదామా అని మంత్రి లోకేష్ ఆలోచిస్తున్నారన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న జనాదరణను చూసి చంద్రబాబు భయపడుతున్నారన్నారు. మద్యం అక్రమ కేసులో ప్రమేయం లేని మిథున్‌రెడ్డిని అన్యాయంగా అరెస్టు చేయడం దారుణమన్నారు. 'ఈ కేసులో తొలుత రూ.3,600 కోట్ల కుంభకోణం అన్నారు. ఇప్పుడేమో రూ.11 కోట్లు దొరికాయంటున్నారు. మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి లేదు. ప్రజలను హింసించే కార్యక్రమాలు చేస్తున్నా.. పవన్ ప్రశ్నించడం లేదు' అని కారుమూరి అన్నారు. ఈవీఎంల ద్వారానో.. ఎలాగోలా గెలిచిన మీరు ప్రజలకు మంచి చేయాలని హితవు పలికారు.



రాజమహేంద్రవరంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

ప్రతిపక్షాల గొంతునొక్కుతూ..

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందన్నారు. ఎప్పుడూ ఇదే విధానం ఉండదని, ప్రభుత్వాలు మారతాయనే విషయాన్ని గుర్తించాలని అన్నారు. మిథున్‌రెడ్డికి ఏం సంబంధం ఉందని మద్యం అక్రమ కేసులో ఇరికించారని మండిపడ్డారు. దివంగత ఎన్టీఆర్ మద్యపాన నిషేధం తెస్తే.. చంద్రబాబు తిరిగి మద్యం తీసుకొచ్చారని ఎద్దేవా చేశారు. ఎక్కడ చూసినా మద్యం ఏరులై పారుతోందన్నారు. డోర్ డెలివరీ చేసే స్థాయికి పరిస్థితి వచ్చిందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయకుండానే ఏడాదిలో ప్రభుత్వం చేసిన రూ.1.70 లక్షల కోట్ల అప్పు ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. న్యాయస్థానాలు చెప్పినా మిథున్‌రెడ్డికి జైలు అధికారులు వసతులు కల్పించడం లేదన్నారు.

జగన్‌ను చూసి బాబుకు నిద్రపట్టడం లేదు

వైఎస్సార్ సీపీ కోనసీమ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పెద్దిరెడ్డి కుటుంబంపై చంద్రబాబు కక్షపూరిత చర్యల్లో భాగంగానే మిథున్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. దావోస్, సింగపూర్ వెళ్లిన చంద్రబాబు రాష్ట్రానికి ఏం తెచ్చారని, పోలవరంలో 10 శాతం కమీషన్ దండుకున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మాజీ సీఎం జగన్ ప్రజల్లోకి వస్తుంటే చంద్రబాబుకు నిద్ర పట్టడం లేదన్నారు. అక్కసుతో రోడ్లు తవ్వేస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి అరాచకాలను పవన్ ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. మద్యం వ్యాపారంలో బెల్ట్ తీస్తానన్న చంద్రబాబు ఇంత వరకూ ఎందుకు బెల్ట్ తీయడం లేదని ప్రశ్నించారు. బెల్ట్ కావాలంటే వైఎస్సార్ సీపీ కొనిస్తుందని చమత్కరించారు. సమావేశంలో రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, మిథున్ రెడ్డి సోదరుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబాజీపేట కొబ్బరి మార్కెట్



కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి (క్వింటాల్)	23,000 – 23,500
కొత్తకొబ్బరి (రెండవ రకం)	10,500 – 12,000
కురిడీ కొబ్బరి (పాతవి)	
గండేరా (వెయ్యి)	30,000
గటగట (వెయ్యి)	27,000
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	29,000
గటగట (వెయ్యి)	26,000
నీటికాయ,పాత (ముక్కుడు)కాయ (వెయ్యి)	18,000 – 19,000
కొత్త (పచ్చి)కాయ (వెయ్యి)	18,000 – 19,000
కొబ్బరి నూనె (15 కిలోలు)	6,000
ఒక కిలో	400

చెప్పుల దుకాణంలో అగ్ని ప్రమాదం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



శ్యామలా సెంటర్ వద్ద చెప్పుల దుకాణంలో పొగలు

రూ.16 లక్షల ఆస్తి నష్టం

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): స్థానిక శ్యామలా సెంటర్ వద్ద చెప్పుల దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్టేడియం రోడ్డు నుంచి కోటిపల్లి బస్టాండ్‌కు మలుపు తిరిగే ప్రాంతంలో ఆనుకుని ఫ్యాక్టరీ ఫుట్‌వేర్ సేల్ అనే పేరుతో హైదరాబాద్‌కు చెందిన షేక్ మొహియుద్దీన్, ఆర్ఎస్ దత్తు ఈ చెప్పుల దుకాణం నిర్వహిస్తున్నారు. ఉదయం 6.40 గంటలకు ఆ దుకాణంలోంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేశారు. ప్రమాదానికి దగ్గరలోనే అగ్నిమాపక కార్యాలయం ఉండడంతో వెంటనే ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకున్నారు. నగరంలోని ఆర్యాపురం, ఇన్నీసుపేట అగ్నిమాపక యంత్రాలతో పాటు కొవ్వూరు నుంచి మరో వాహనాన్ని రప్పించి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో చెప్పుల దుకాణానికి ఆనుకుని ఉన్న బాలాజీ అక్వేరియం, పెట్స్ దుకాణం అగ్ని ప్రమాదానికి గురైంది. సుమారు రూ.16 లక్షల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ అంచనా వేశారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని తెలిపారు. జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక అధికారి సీహెచ్ మార్టిన్‌లూథర్ కింగ్ సంఘటనా స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. మంటలను చాకచక్యంగా అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బందిని ఆయన అభినందించారు.

ఇండియన్ బ్యాంక్ | నిడదవోలు బ్రాంచ్
Indian Bank
నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా ఫోన్ : 08813-221157

అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలంగా ఋణగ్రహీత / హామీదారులకు మరియు ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తనఖా చేయబడిన దిగువ షెడ్యూలు నందు పేర్కొనబడిన చరాస్తులను, ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ అధీకృత అధికారి గారు భౌతికంగా స్వాధీనం చేసుకొని యున్నారు మరియు సదరు ఆస్తులను **ఋణగ్రహీతలు : 1.మెస్సర్స్ జానకిరామ ట్రేడర్స్, ప్రొప్రయిటర్ శ్రీ కాసాని శివకుమార్, తండ్రి : వెంకటరావు,** డోర్ నెం. 2-00, ఆర్.యస్.నెం.36/3ఎ, కోరుపల్లి గ్రామం-534329, నిడదవోలు మండలం, **ప్రొప్రయిటర్/ఋణగ్రహీత మరియు తనఖాదారు : 2.శ్రీ కాసాని శివకుమార్, తండ్రి : వెంకటరావు,** డోర్ నెం.148/1, చిన్న రామాలయం వీధి, కోరుపల్లి గ్రామం-534329, నిడదవోలు మండలం, **హామీదారు : 3.శ్రీమతి కాసాని వెంకటలక్ష్మి, భర్త : వెంకటరావు,** డోర్ నెం.148/1, చిన్న రామాలయం వీధి, కోరుపల్లి గ్రామం-534329, నిడదవోలు మండలం, **4. శ్రీమతి కాసాని సుస్మిత, భర్త : శివకుమార్,** డోర్ నెం.148/1, చిన్న రామాలయం వీధి, కోరుపల్లి గ్రామం-534329, నిడదవోలు మండలం వారు వరుసగా సెక్యూర్డ్ క్రెడిటార్, ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ వారికి, ఋణ బకాయి **తేది.18-12-2024 నాటికి రూ.31,52,866/-** (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తేది.19-12-2024 తదుపరి వడ్డీ, ఏదైనా ఇతర ఛార్జీలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఉన్నది అలానే" మరియు "ఏది వుంటే అది" అను పద్ధతిన **తేది.20-08-2025** న ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకం నిర్వహించబడునని పైన పేర్కొనబడిన ఋణగ్రహీతలు, ప్రజానీకానికి తెలియజేయడమైనది.

ఇ-వేలం పద్ధతి ద్వారా అమ్మకం జరుపుటకు నిర్ణయించిన ఆస్తి యొక్క స్పష్టమైన వివరములు దిగువ వివరించబడినవి.

స్థిరాస్తి వివరములు : శ్రీ కాసాని శివకుమార్, తండ్రి: వెంకట రావు గారి ఆస్తి.

తనఖా ఆస్తి : మునుపటి పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రీ, నిడదవోలు మండలం, కోరుపల్లి గ్రామ పంచాయితీ ఏరియా, కోరుపల్లి గ్రామం - 534329, ఆర్.యస్.నెం.36/3, సంబంధిత క్రొత్త సబ్ డివిజన్ ఆర్.యస్.నెం.36/3ఎ లోని డోర్ నెం. 2-44/1, అసెస్‌మెంట్ నెం.203తో 1113.40 చ.గ.లు విస్తీర్ణం, క్రింది అంతస్తు-1545 చ.అ.లు & మొదటి అంతస్తు-478 చ.అ.లుతో కమర్షియల్ భవనము (జి+1 అంతస్తు) గా గల తనఖాలో ఉన్న యావదాస్తి సకు హద్దులు : **హద్దులు: దస్తావేజు ప్రకారం: తూర్పు :** కాసాని వెంకటలక్ష్మి గారి స్థలము, **దక్షిణం:** అత్రేయపురపు వెంకట సుందర శేషావతారం గారి భూమి, **పడమర:** అత్రేయపురపు వెంకట సుందర శేషావతారం గారి భూమి, **ఉత్తరం:** జిల్లా పరిషత్ రోడ్డు. **హద్దులు : వాస్తవంగా కలవి : తూర్పు:** ఇతరుల ఇల్లు, **దక్షిణం:** ఇతరుల భూమి, **పడమర:** ఇతరుల స్థలము, **ఉత్తరం:** 40' బిటీ రోడ్డు.

పైన తెలిపిన హద్దుల మధ్య 1113.40 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్ భవనము క్రింద + 1 అంతస్తు భవనము అన్ని యూజిమెంటరీ హక్కులు మొదలగునవాటితో సహా.

ముందున్న అప్పులు : తనఖాలో ఉన్న మెస్సర్స్ జానకిరామ ట్రేడర్స్

రిజర్వు ధర : రూ.40,00,000/-	ధరావత్తు సొమ్ము : రూ.4,00,000/-
కనీసం బిడ్ పెంపుదల : రూ.10,000/-	ఆస్తి ఐడి నెం. : IDIB006376164479

ఇ-వేలం తేది మరియు సమయం : తేది.20-08-2025, ఉదయం గం.10.00 నుండి సా॥ 4.00 గం॥లకు.

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd.** వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇవ్వబడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు **PSB Alliance Pvt. Ltd.** హెల్ప్‌డెస్క్ నెంబర్ **8291220220** మరియు సర్వీస్ ప్రొవైడర్స్ వద్ద లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించండి. **PSB Alliance Pvt. Ltd.** తో రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం మరియు **EMD** స్టేటస్ కోసం support.ebkray@baanknet.com ను సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి హెల్ప్‌లైన్ నెంబర్. 18001025026 మరియు 011-41106131 ను సంప్రదించండి https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ ప్రమోద్ కుమార్ సాహో, అధీకృత అధికారి, మొబైల్ నెంబర్ : 97758 96959

తేది : 01-08-2025, ప్రదేశం : నిడదవోలు — సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్
Indian Bank
నిడదవోలు బ్రాంచ్, డి.నెం.4-5-23, గణేష్ చౌక్, పాటిమీద, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301, ఫోన్ : 08813-221157, సెల్ : 9908124509

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా (భౌతికంగా) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.20.08.2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్, సెక్యూర్డ్ క్రెడిటర్, సంబంధిత

ఋణగ్రహీత: మెస్సర్స్ సూర్య అగ్రో ఇండస్ట్రీస్, ఆర్.ఎస్.నెం-33/1, దారవరం గ్రామం, నిడదవోలు-534301 (మేనేజింగ్ పార్టనర్-మద్దుకూరి సురేష్ బాబు), శ్రీ మద్దుకూరి సురేష్ బాబు, తండ్రి: ఎం.వెంకటరావు, అంజనేయ స్వామి విగ్రహం దగ్గర, డి.నెం.1-114, దారవరం గ్రామం, దాగల్లు మండలం-534301 (మేనేజింగ్ పార్టనర్, తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి మద్దుకూరి ఉదయ, భర్త: ఎం.సురేష్ బాబు, డి.నెం.1-114, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి వేణు గోపాల్, తండ్రి: శ్రీ ఎం.రామచంద్రరావు, డి.నెం.1-116/2, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖా మరియు హామీదారు), శ్రీమతి త్రివేణి మద్దుకూరి, భర్త: శ్రీ మద్దుకూరి శ్రీనివాసరావు, డి.నెం.16-31-433, 434, 435/305, 6వ ఫేస్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ పెద్ది రాంబాబు, తండ్రి: శ్రీ పెద్ది నరసింహారావు, డి.నెం. 2-299/13, ఫ్లాట్ నెం-304, వెంకట్రామ్ మాన్షన్, ఆర్‌టిసి కాలనీ, పోరంకి-521137 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి రమేష్ బాబు, తండ్రి: శ్రీ మద్దుకూరి వీర్రాజు, డి.నెం.3-284, మెయిన్ రోడ్, అంజనేయ స్వామి విగ్రహం దగ్గర, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ బొడ్డు వీర వెంకట శ్రీనివాస్, తండ్రి: శ్రీ బొడ్డు కామేశ్వరరావు, డి.నెం.4-317, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి నరేష్, తండ్రి: శ్రీ మద్దుకూరి నరసింహమూర్తి, డి.నెం.1-116/2, గార్లమ్మ గుడి వీధి, దారవరం గ్రామం, చాగల్లు మండలం, 534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి మోహన్ గణేష్, తండ్రి: శ్రీ మద్దుకూరి రామచంద్రరావు, డి.నెం.1-116, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి ఉప్పులూరి వీర వెంకట కాశీ నాగ కుమారి, భర్త: శ్రీ ఉప్పులూరి వెంకట సత్యనారాయణ, డి.నెం.86-2-29/1, సంగీత వెంకటరెడ్డి వీధి, టి.ఎన్.రోడ్, రాజమండ్రి-533101 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీ ఉప్పులూరి వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ ఉప్పులూరి సుబ్బారావు, డి.నెం.3-69, మెయిన్ రోడ్, తాగుమిల్లి-534350 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీ శ్రీనివాసరావు మద్దుకూరి, తండ్రి: శ్రీ లక్ష్మణరావు మద్దుకూరి, డి.నెం.16-31-433, 434, 435/305, 6వ ఫేస్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి మద్దుకూరి అనంత లక్ష్మి, భర్త: శ్రీ మద్దుకూరి లక్ష్మణరావు, డి.నెం.2-45, మెయిన్ రోడ్, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (తనఖాదారు మరియు హామీదారు) గార్ల **బకాయి మొత్తం: తేది.01-08-2025 నాటికి రూ.17,13,98,586/-** (అక్షరాలా పదిహేడు కోట్ల పదమూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు + వర్తించు ఛార్జీలు చెల్లించాలి.

ఈ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క వివరములు.

తనఖా ఉంచిన ఆస్తుల వివరాలు :

శ్రీ మద్దుకూరి మోహన్ గణేష్ & శ్రీ మద్దుకూరి వేణుగోపాల్ గార్లకు చెందిన 3388.00 చ॥గ॥లలో గల గోడౌన్ భవనము.

ఐటమ్ నెం.1: శ్రీ మద్దుకూరి మోహన్ గణేష్ గారికి చెందిన ఎ.0.45 సెంట్లు: మునుపటి పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రీ, చాగల్లు మండలం, దారవరం గ్రామ పంచాయితీ ఏరియా, దారవరం గ్రామం, ఆర్.ఎస్.నెం.33/1 లోని ఎ.4-45 సెంట్లు మొత్తం విస్తీర్ణంలోని ఉత్తరం-పడమర వైపు ఎ.0.45 సెంట్లు (2178 చ॥గ॥లు) విస్తీర్ణము. **హద్దులు: తూర్పు:** ఆర్.ఎస్.నెం.33/1 లోని సింహాద్రి చినవాగమ్మ గారి భూమి, **పడమర:** ఆర్ & బి రోడ్, **దక్షిణం:** కరుటూరి రామచంద్రరావు ఇతరత్రా భూమి, **ఉత్తరం:** పుంత.

ఐటమ్ నెం.2: శ్రీ మద్దుకూరి వేణుగోపాల్ గారికి చెందిన ఎ.0.25 సెంట్లు:
మునుపటి పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రీ, చాగల్లు మండలం, దారవరం గ్రామ పంచాయితీ ఏరియా, దారవరం గ్రామం, ఆర్.ఎస్.నెం.33/1 లోని మొత్తం ఎ.4-45 సెంట్లు, అందులోని దక్షిణం వైపు ఎ.1-00 సెంట్లు, ఎ.0.25 సెంట్లు విస్తీర్ణం (1210 చ॥గ॥లు). **హద్దులు: తూర్పు:** చిలుకూరి రామభద్రశాస్త్రి గారి భూమి, **పడమర:** ఆర్ & బి రోడ్, **దక్షిణం:** సూర్య అగ్రో ఇండస్ట్రీస్ భూమి, **ఉత్తరం:** మద్దుకూరి మోహన్ గణేష్ గారి భూమి.

ఐటమ్ నెం.1 & 2 మొత్తం కలిపి ఎ.0.70 సెంట్లు లేదా 3388 చ॥గ॥లు.
మొత్తం ఎ.0.70 సెంట్లు లేదా 3388 చ॥గ॥లు నందు నిర్మించిన సుమారు 26751 చ॥అ॥ల ఏసి షీట్ రూఫ్ గోడౌన్ భవనము.

రిజర్వు ధర : రూ.2,21,00,000/-	ధరావతు : రూ.22,10,000/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

ఆస్తి పై ఋణభారములు : మెస్సర్స్ సూర్య అగ్రో ఇండస్ట్రీస్ తనఖా పెట్టారు.
Property ID No.: IDIB06100874813A

ఇ-వేలం తేది & సమయం : 20-08-2025, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt.Ltd. వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇవ్వబడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు నెంబర్ 8291220220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం మరియు EMD స్టేటస్ కోసం support.ebkray@baanknet.comను సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి PSB Alliance Pvt.Ltd., సెల్ : 8291 220 220 ను సంప్రదించండి. https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

సంప్రదించవలసిన వ్యక్తులు 1) శ్రీ ప్రమోద్‌కుమార్ సాహో, అధీకృత అధికారి, మొబైల్ నెం. : 97758 96959

తేది : 02.08.2025, ప్రదేశం: నిడదవోలు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్
Indian Bank
నిడదవోలు బ్రాంచ్, డి.నెం.4-5-23, గణేష్ చౌక్, పాటిమీద, నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా-534301, ఫోన్ : 08813-221157, సెల్ : 9908124509

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన "అపెండిక్స్-IV-A" (నిబంధన 8(6) అంశాలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 6(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే భౌతికంగా/నిర్మాణాత్మకంగా (భౌతికంగా) స్వాధీనం చేసుకున్న సదరు స్థిరాస్తులను బ్యాంకు వారికి రావలసిన బకాయిలు రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.20.08.2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. ఇండియన్ బ్యాంక్, నిడదవోలు బ్రాంచ్, సెక్యూర్డ్ క్రెడిటర్, సంబంధిత

ఋణగ్రహీత: మెస్సర్స్ సూర్య అగ్రో ఇండస్ట్రీస్, ఆర్.ఎస్.నెం-33/1, దారవరం గ్రామం, నిడదవోలు-534301 (మేనేజింగ్ పార్టనర్-మద్దుకూరి సురేష్ బాబు), శ్రీ మద్దుకూరి సురేష్ బాబు, తండ్రి: ఎం.వెంకటరావు, అంజనేయ స్వామి విగ్రహం దగ్గర, డి.నెం.1-114, దారవరం గ్రామం, దాగల్లు మండలం-534301 (మేనేజింగ్ పార్టనర్, తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి మద్దుకూరి ఉదయ, భర్త: ఎం.సురేష్ బాబు, డి.నెం.1-114, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి వేణు గోపాల్, తండ్రి: శ్రీ ఎం.రామచంద్రరావు, డి.నెం.1-116/2, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖా మరియు హామీదారు), శ్రీమతి త్రివేణి మద్దుకూరి, భర్త: శ్రీ మద్దుకూరి శ్రీనివాసరావు, డి.నెం.16-31-433, 434, 435/305, 6వ ఫేస్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ పెద్ది రాంబాబు, తండ్రి: శ్రీ పెద్ది నరసింహారావు, డి.నెం. 2-299/13, ఫ్లాట్ నెం-304, వెంకట్రామ్ మాన్షన్, ఆర్‌టిసి కాలనీ, పోరంకి-521137 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి రమేష్ బాబు, తండ్రి: శ్రీ మద్దుకూరి వీర్రాజు, డి.నెం.3-284, మెయిన్ రోడ్, అంజనేయ స్వామి విగ్రహం దగ్గర, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ బొడ్డు వీర వెంకట శ్రీనివాస్, తండ్రి: శ్రీ బొడ్డు కామేశ్వరరావు, డి.నెం.4-317, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి నరేష్, తండ్రి: శ్రీ మద్దుకూరి నరసింహమూర్తి, డి.నెం.1-116/2, గార్లమ్మ గుడి వీధి, దారవరం గ్రామం, చాగల్లు మండలం, 534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీ మద్దుకూరి మోహన్ గణేష్, తండ్రి: శ్రీ మద్దుకూరి రామచంద్రరావు, డి.నెం.1-116, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (భాగస్వామి, తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి ఉప్పులూరి వీర వెంకట కాశీ నాగ కుమారి, భర్త: శ్రీ ఉప్పులూరి వెంకట సత్యనారాయణ, డి.నెం.86-2-29/1, సంగీత వెంకటరెడ్డి వీధి, టి.ఎన్.రోడ్, రాజమండ్రి-533101 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీ ఉప్పులూరి వెంకట సత్యనారాయణ, తండ్రి: శ్రీ ఉప్పులూరి సుబ్బారావు, డి.నెం.3-69, మెయిన్ రోడ్, తాగుమిల్లి-534350 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీ శ్రీనివాసరావు మద్దుకూరి, తండ్రి: శ్రీ లక్ష్మణరావు మద్దుకూరి, డి.నెం.16-31-433, 434, 435/305, 6వ ఫేస్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 (తనఖాదారు మరియు హామీదారు), శ్రీమతి మద్దుకూరి అనంత లక్ష్మి, భర్త: శ్రీ మద్దుకూరి లక్ష్మణరావు, డి.నెం.2-45, మెయిన్ రోడ్, దారవరం గ్రామం, చాగల్లు మండలం-534301 (తనఖాదారు మరియు హామీదారు) గార్ల బకాయి మొత్తం: తేది.01-08-2025 నాటికి రూ.17,13,98,586/- (అక్షరాలా పదిహేడు కోట్ల పదమూడు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు + వర్తించు ఛార్జీలు చెల్లించాలి.

ఈ-వేలం విధానం ద్వారా విక్రయించడానికి ఉద్దేశించిన ఆస్తి యొక్క వివరములు.

తనఖా ఉంచిన ఆస్తుల వివరాలు :

1) శ్రీ మద్దుకూరి శ్రీనివాసరావు గారికి చెందిన 1540 చ॥గ॥లు ఖాళీ స్థలము : పశ్చిమ గోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రీ, నిడదవోలు మున్సిపల్ ఏరియా, నిడదవోలు టౌన్, ఆర్.ఎస్.నెం.401/1బి, డి.నెం.5-1-18 లోని 1540.00 చ॥గ॥లు విస్తీర్ణంలో ఖాళీ స్థలమునకు **హద్దులు :** తూర్పు : బొడ్డు వీర వెంకట శ్రీనివాస్ గారికి అమ్మిన స్థలము, పడమర : నిడదవోలు నుండి సంగడి రోడ్, దక్షిణం : APSEB వారి గోడ, ఉత్తరం : 18 అడుగు వెడల్పు దారి.

రిజర్వు ధర : రూ.2,70,00,000/-	ధరావతు : రూ.27,00,000/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

ఆస్తి పై ఋణభారములు : మెస్సర్స్ సూర్య అగ్రో ఇండస్ట్రీస్ తనఖా పెట్టారు.
Property ID No.: IDIB06100874813C

2) శ్రీ బొడ్డు వీరవెంకట శ్రీనివాస్ గారికి చెందిన 1210.00 చ॥గ॥లు ఖాళీ స్థలము: మునుపటి పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా, నిడదవోలు సబ్ రిజిస్ట్రీ, నిడదవోలు మున్సిపల్ ఏరియా, నిడదవోలు టౌన్, ఆర్.ఎస్.నెం.401/1బి, డి.నెం.5-1-18 లోని 4460 చ॥గ॥లు విస్తీర్ణంలో తూర్పువైపు గల 1210.00 చ॥గ॥లు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** 20 అడుగు వెడల్పు దారి, పడమర: శ్రీ మద్దుకూరి శ్రీనివాసరావు గారి స్థలము, దక్షిణం: APSEB వారి గోడ, ఉత్తరం: 18 అడుగు వెడల్పు దారి.

రిజర్వు ధర : రూ.2,12,00,000/-	ధరావతు : రూ.21,20,000/-	బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-

ఆస్తి పై ఋణభారములు : మెస్సర్స్ సూర్య అగ్రో ఇండస్ట్రీస్ తనఖా పెట్టారు.
Property ID No.: IDIB06100874813B

ఇ-వేలం తేది & సమయం : 20-08-2025, ఉదయం గం.10.00 నుండి సాయంత్రం గం.04.00 ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమ నిబంధనల కొరకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt.Ltd. వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) నందు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహా ఇవ్వబడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు నెంబర్ 8291 220 220కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం మరియు EMD స్టేటస్ కోసం support.ebkray@baanknet.com ను సంప్రదించవచ్చును.
ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఛాయాచిత్రం కోసం మరియు వేలం యొక్క నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://www.baanknet.com ను సందర్శించగలరు. ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరాల కోసం దయచేసి PSB Alliance Pvt.Ltd., సెల్: 8291 220 220 ను సంప్రదించండి. https://www.baanknet.com వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

సంప్రదించవలసిన వ్యక్తులు 1) శ్రీ ప్రమోద్‌కుమార్ సాహో, అధీకృత అధికారి, మొబైల్ నెం. : 97758 96959

తేది : 02.08.2025, ప్రదేశం: నిడదవోలు — సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్